లెట్టింది. ఆమె అనుమానం బలపడ్డానికి. వూళ్ళోవాళ్ళ మాటకి విలువ ఎర్పడ్డం కోసం అన్నట్లు, సీతాలు సంపాదనతో గుడిశ బాగుచేసుకున్నారు యిద్దరూ. పట్టెమంచం కొనుక్కున్నారు వాళ్ళు. సీతాలు ముచ్చటకోసమని, భీమయ్య అప్పుడప్పుడు తెల్ల చొక్కా తొడుక్కోడం మొదలెట్టాడు.

దాంతో తన కమతాన్ని భీమయ్య మింగేస్తున్నాడను కుంది బంగారమ్మ. కాని ముఖా ముఖిని వాడితో తగవు పెట్టుకోలేదు. తగవు పెట్టుకుని వాడిని దూరం చేసుకుంటే అ మాత్రం ఆసరాకూడాదొరకదని బంగారమ్మకి బాగా తెలుసు.

సీతాలు కారణంగా వాడు తనకి దూరమై పోతున్నాడే అన్న బాధతో లేనిపోని అనుమానాలు వాడిపై పెంచుకుని మానసికంగా మరీ దూరం చేసుకుంటోంది బంగారమ్మ భీమయ్యని. అలా ఒకఏడాదిగడిచింది. కాని భీమయ్య వెనుక బంగారమ్మకి ఎంత దగ్గరలో వున్నాడో యిప్పుడూ అంతే. చిన్నతనంనుంచీ ఛీత్కారాలకి, యీసడింపులకి అల వాటుపడ్డ భీమయ్యకి బంగారమ్మ సూటిపోటీ మాటలు అంత నొప్పనిపించ లేదు. అందుకే వాడు ఎప్పటిలాగే వాడి పని చేసుకుపోతున్నాడు.

ఓ రోజున పెరట్లో సపోటా చెట్టుకాడ నిలబడి 'కాసింత వుల్లని పచ్చడేదేనా యిప్పించడంమ్మగోరా' అన్నాడు భీమయ్య

'యేం? పులుపుమీద మనసయ్యిందా' అంది వెట కారంగా బంగారమ్మ.

కాదండా. సీతాలు నీల్లోసుకున్నాదండా?' అన్నాడు సిగ్గుపడి పోతూ.

పుట్టెడు దుఃఖాన్ని దిగమింగీ, నిలదొక్కుకు బతుకుతున్నాను.
అంటూ ఓదార్చ బోయింది బంగారమ్మ.

కొంతమంది తెలివి మాట నేరుపుతోటి మనిషిని మోసగించడానికే వుపకరిస్తాయి కా మోసన్నట్టు బుద్ధిగా విన్నాడు భీమయ్య బంగారమ్మ మాటల్ని.

కాని వాడు మనసులో అనుకున్నాడు

నీ మొగుడుకి యాభై యేళ్లు నిండాక చావొచ్చింది. అప్పటికి సగంకాలం అనుభవించాడు. అన్ని సుకాలుఅనుభవించాడు. రెండు పెళ్ళిళ్ళు చేసుకున్నాడు, కాని నా సీతాలుకి యిరువై ఏళ్లేనా నిండలేదు. అప్పుడే దానికి యీభూమ్మీద నూకలు నిండుకున్నాయి. నీ మొగుడుకి మందులు తక్కువై, వైద్యంలేక చావు రాలేదు. కాని నా సీతాలుకి ఓసిన్నంకత్తూరి దొరికితే బతికేదట. ఏమైనా నువ్వే సంపేసేవు నా సీతాలుని, నువ్వే సంపేసావు' అనుకున్నాడు మనసులో.

''ఏడవకురా, ఏం చేస్తాం చెప్పు. సీతాలునంటె తెచ్చి నీ కివ్వలేను గాని; యీ కమతం అంతా నీది. నేనుండగా నీకేలోటూ రానివ్వను. యేడేళ్ళ వయసునుంచి యీకమతంలో పెరిగావట. నేకాపరాని కొచ్చినప్పటినుంచి నన్నంటి పెట్టుకున్నావు. అది మధ్యలో వచ్చింది. మధ్యలోనే పోయింది. యింక వున్నది చూసుకుని బతకాలిగాని దాంతోపాటే మనం పోలేముగా!'' అని ఓదార్చింది బంగారమ్మ.

కళ్లు తుడుచుకుని యింక అంతేనండి. పొలంపోయి వత్తానండి.' అని చెప్పి బయలు దేరాడు భీమయ్య.

తిండి తిని వెళ్ళమందామనుకుంది బంగారమ్మ. యి

